విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను ఆపండి: ఎమ్మెల్యే

చంపాపేట, జూన్ 21(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించకుండా చేపట్టిన అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను వెంటనే నిలుపుదల చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. చంపాపేట డివిజన్‌లోని శిఖరాఎన్‌క్లేవ్‌కాలనీ, రాఘవేంద్రకాలనీ, కటికోనికుంటలలో కొనసాగుతున్న 33/11కేవీ అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. కటికోనికుంటలోని నివాస గృహాల మధ్యన 15ఫీట్ల రహదారిలో కేబుల్ ఏర్పాటు చేస్తుండడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్ డీఈ వెంకటరమణ ఇతర అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పనులు చేపట్టవద్దని ఆదేశించారు. కార్యక్రమంలో కటికోనికుంట కాలనీ అధ్యక్షుడు, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్త బీసుకుంట్ల సతీష్‌గౌడ్, యాదగిరి, నాయకులు రవి ముదిరాజ్, రాఘవాచారి, మధుసాగర్, శ్రీనాథ్, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కొత్తపేట, జూన్ 21(ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు. స్నేహపురికాలనీలో రోడ్ నెం.5లో రూ.42లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన జీహెచ్ఎంసీ ఏఈ మాతృనాయక్‌తో కలిసి పరిశీలించారు. సాంకేతిక పరమైన జాగ్రత్తలు తీసుకుని రాబోయే రోజుల్లో రోడ్డుపై వరదనీరు నిలువకుండా సీసీ రోడ్డు నిర్మాణం జరగాలన్నారు. జీహెచ్ఎంసీ ఈఈ శ్రీనివాస్, ఏఈ మాతృనాయక్, కాలనీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించి, సూచనలు చేశారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాల కూల్చివేత



అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న దృశ్యం

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్‌దత్ హెచ్చరించారు. మండల పరిధిలోని తట్టిఅన్నారం రెవెన్యూ సర్వే నంబర్ 117లోని ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ కట్టడాలను తహసీల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎక్సకవేటర్ సహాయంతో సిబ్బంది కూల్చివేయించారు. మొత్తం 6 నిర్మాణాలను కూల్చివేశారు. దాంతో పాటు కుంట్లూర్ సర్వే నంబర్ 24లో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను తొలగించారు. తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాల కబ్జాకు పాల్పడినా, యత్నించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ స్ర్కీన్ ప్రారంభం



డిజిటల్ స్ర్కీన్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్

వనస్థలిపురం, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చునని నాగోల్ కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్ అన్నారు. నాగోల్ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్ర్కీన్‌ను కార్పొరేటర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే విషయాలను విద్యార్థులు శ్రద్ధతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

ఎల్బీనగర్, జూన్ 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. శుక్రవారం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు తమ సొంత నిధులతో నోట్‌బుక్స్, పెన్సిల్స్, రబ్బర్‌లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు మణిపాల్‌రెడ్డి, శేషమ్మ, నిఖత్, శోభ, కవిత, మాజీ కౌన్సిలర్ ధకియార్‌నాయక్, రాజునాయక్, అల్లావుద్దీన్ పటేల్, అలేటి కిరణ్‌కుమార్, పెద్దపూర సైదులు, గోదా కళ్యాణ్‌యాదవ్ పాల్గొన్నారు.

మురుగు పరుగు ప్రాంతాన్ని పరిశీలించిన ఇంజనీర్లు



సరూర్‌నగర్-కర్మన్‌ఘాట్ రోడ్డును పరిశీలిస్తున్న ఇంజనీర్లు

ఎల్బీనగర్: సరూర్‌నగర్-కర్మన్‌ఘాట్ ప్రధాన రహదారిపై పొంగి పొర్లుతున్న మురుగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు నడుంబిగించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్ ఈఈ కార్తీక్, ఎస్ఎన్‌డీపీ ఈఈ కృష్ణయ్యలు జలమండలి అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పొంగిపొర్లే మురుగు నీటి వల్ల భవిష్యత్తులో సమస్య రాకుండా చర్యలు చేపడతామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు వచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారని చిత్తలూరి వెంకటేశ్వర్లు చెప్పారు. అధికారులతో పాటు మాజీ కౌన్సిలర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, తిలక్‌రావు, రాకేష్‌ఠాకూర్, విజయ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, తపోవన్‌కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, బాల్‌రాజ్‌గుప్తా ఉన్నారు.



నగరంలో వరుస హత్యల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం రాత్రి చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆఘాపుర ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు.



ఎన్జీవోస్ కాలనీలోని రాజీవ్‌గాంధీ పార్కులో యోగా చేస్తున్న బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి



మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద యోగాసనాలు వేస్తున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి



సైదాబాద్‌లో కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులారెడ్డి



లక్ష్మీనగర్ పార్కులో కార్పొరేటర్ శ్వేత, తదితరులు



మలక్‌పేట సలీంనగర్ పార్క్‌లో యోగా చేస్తున్న బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి



మీర్‌పేట్‌లోని టీకేఆర్ కాలేజీ గ్రౌండ్‌లో ఆసనాలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు



మారుతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో యోగా చేస్తున్న కార్పొరేటర్లు రంగా నర్సింహగుప్తా, పవన్‌కుమార్



హయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ఘనంగా యోగా దినోత్సవం

జోన్ బృందం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంస్థల, సంఘాల సభ్యులు, తదితరులు యోగాసనాలు వేశారు. సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు. యోగా మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. చంపాపేట కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీవో టౌన్‌షిప్‌లో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్(ఆర్/డీ) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్‌లలో, మలక్‌పేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, గడ్డిఅన్నారంలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (ఎన్ఐఐఎంహెచ్)లో, కొత్తపేట మారుతీనగర్ కమ్యూనిటీహాల్‌లో, న్యూనాగోల్ స్నేహపురి సీనియర్ సిటిజన్స్ భవనంలో, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో, హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో యోగాసనాలు వేశారు.

ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప బహుమతి యోగా

● **రాచకొండలో యోగా శిబిరంలో సీపీ తరుణ్ జోషి**

హైదరాబాద్ సిటీ: యోగా అనేది ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప బహుమతి అని, యోగా సాధన వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని రాచకొండ సీపీ తరుణ్‌జోషి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శుక్రవారం అంబర్‌పేట సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసుశాఖలో తీవ్రమైన ఒత్తిడి మధ్య అహర్నిశలు పనిచేసే సిబ్బందికి యోగా సాధన ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తమ వీలును బట్టి తప్పనిసరిగా యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొని యోగా సాధన చేశారు.

సైబరాబాద్‌లో.. కార్ హెడ్‌క్వార్టర్ ఏడీసీపీ సమీర్ ఆధ్వర్యంలో సైబరాబాద్ కమిషనరేట్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన యోగా డే వేడుకల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కులో యోగాసనాలు వేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, యోగా గురువు ప్రభాకర్ తదితరులు

మిషన్ భగీరథ పనులు పూర్తిచేయాలి: సబిత



జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

సరూర్‌నగర్, జూన్ 21(ఆంధ్రజ్యోతి): మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు కార్పొరేషన్లు, రెండు మునిసిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథలో భాగంగా దాదాపు రూ.207కోట్ల అంచనాతో చేపట్టనున్న 13 వాటర్ రిజర్వాయర్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఎమ్మెల్యే పీ.సబితారెడ్డి జలమండలి అధికారులకు సూచించారు. శుక్రవారం మీర్‌పేట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె సంబంధిత అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సబిత మాట్లాడుతూ ఇప్పటికే బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మునిసిపాలిటీల్లో రూ.107కోట్లతో 22 రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేయించినట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్, మాజీమంత్రి కేటీఆర్ సహకారంతో ఈ నిధులు మంజూరు చేయించామని ఆమె పేర్కొన్నారు. వరుసగా వచ్చిన ఎన్నికల కోడ్ వల్ల పలు రిజర్వాయర్ల పనులు ఆగిపోయాయని, వాటి పనులను వెంటనే చేపట్టి తొందరగా పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మీర్‌పేట్ మేయర్ దుర్గాదీప్‌లాల్, బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు గోవిందుగౌడ్, హరీశ్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



సైదాబాద్‌లోని జువెనైల్ హోంలో విలువిద్య శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం సౌత్ ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ స్వామి పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించి శిక్షణ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

- సైదాబాద్, ఆంధ్రజ్యోతి

క్రిడాలో అగ్రి అడాప్ట్ కన్సల్టేషన్ వర్క్‌షాప్



అగ్రి అడాప్ట్ కన్సల్టేషన్ వర్క్‌షాప్‌లో శాస్త్రవేత్తలు

సంతోష్‌నగర్, జూన్ 21(ఆంధ్రజ్యోతి): సంతోష్‌నగర్‌లోని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థలో సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్(ఐసీఏఆర్-క్రిడా) హైదరాబాద్, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్(ఇన్ఏఎఫ్) సహకారంతో శుక్రవారం అగ్రి అడాప్ట్ అనే క్లైమెట్ రిస్క్ టూల్ పై టెక్నికల్ కన్సల్టేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ఆన్ ఆగ్రోమెటియోరాలజీ (ఏఐసీఏఆర్‌పీఏఎమ్) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. శాంతన్‌కుమార్ బాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు చేసిన పత్తి విస్తీర్ణంలో దాదాపు మూడింతల రెండు వంతుల వర్షాధారం, ఋతుపవనాల ఆలస్యం, అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షపాతం వంటి వాతావరణ ప్రమాదాలకు గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులకు భూమి, నీరు, పోషకాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది పత్తి పంటలను ప్రభావితం చేస్తుందని అందువల్ల వాతావరణ మార్పుల యొక్క ప్రతికూల ప్రభావాలను పరిష్కరించడానికి విలువ గొలుసులతో తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వర్క్‌షాపుకు హైదరాబాద్‌లోని వివిధ సంస్థల నుండి దాదాపు 30మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆగ్రోమెటియోరాలజీ నిపుణులు, అనుసరణ పరిశోధకులు హాజరయ్యారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

దిల్‌సుఖ్‌నగర్, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ లీకేజీ వ్యవహారంలో బీజేపీ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. లీకేజీ మూలంగా సుమారు 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదన చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రణయ్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, అరుణ్, స్టాలిన్, వంశీ, సాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పాత కమిటీలు రద్దు చేశాం: కేఎల్లార్

సరూర్‌నగర్, జూన్ 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో గతంలో ఉన్న కమిటీలన్నింటినీ టీపీసీసీ రద్దు చేసిందని, ఇంకా కొత్త కమిటీల నియామకం చేపట్టలేదని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఒకరిద్దరు నేతలు తాము కాంగ్రెస్ మీర్‌పేట్ కమిటీ అధ్యక్షులుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అలా ప్రచారం చేసుకోవడం సబబు కాదని ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాత కమిటీలు రద్దు చేసిన తర్వాత కొత్తగా ఎవరికీ ఎలాంటి పదవులు ఇవ్వలేదని, ఎవరూ కూడా అలా సొంతంగా ప్రకటించుకోవద్దని ఆయన సూచించారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు, జరిమానా

● **బాధితురాలికి రూ. 2లక్షలు చెల్లించాలని తీర్పు**

రంగారెడ్డి కోర్టులు, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానాతోపాటు బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత బర్ల కథనం ప్రకారం సరూర్‌నగర్‌కు చెందిన లక్ష్మణ్ (20) ఓ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. తన అవసరాల కోసం బాలిక వద్ద రూ. 20వేలు తీసుకుని ఆమెను తన బైక్‌పై యాదగిరిగుట్టకు తీసుకెళ్లాడు. అక్కడ రెండు రోజులు ఓ గదిలో ఉంచి అటు నుంచి శ్రీశైలం తీసుకొని వెళ్లి ఒక గుడిలో పెళ్లి చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో ఛార్జ్‌షీట్ వేయగా సాక్షులను విచారించిన పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం. పద్మావతి నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 10వేల జరిమానా విధించి బాధిత కుటుంబానికి రూ. 2లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 21(ఆంధ్రజ్యోతి) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన రైతు ముద్దం నర్సింహ మృతిచెందడంతో ఆయన భార్య నర్సమ్మకు బాటసింగారం రైతు సేవా సహకార సంఘం నుంచి రూ. 15వేలను సంఘం ఛైర్మన్ చేగూరి భరత్‌కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ మేకల రాములు, అకౌంటెంట్ రాకేష్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

● **జడ్‌సీని కలిసిన కార్పొరేటర్ శ్రీవాణి**



జడ్‌సీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్

ఎల్బీనగర్, జూన్ 21(ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో గతంలో మంజూరైన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తిచేయాలని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కోరారు. శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కలిసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని విజయపురికాలనీనాలా, ఎస్‌బీఐకాలనీ రోడ్డు, విజయపురికాలనీ రోడ్డు, అంబేడ్కర్‌నగర్ రోడ్డు, నర్సింహపురికాలనీ రోడ్డు, భగత్‌సింగ్‌నగర్ రోడ్డు, కమ్యూనిటీల్ హాల్ పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ప్రారంభించలేదన్నారు. చాలా కాలనీలలో కమ్యూనిటీహాళ్లు, పార్కు పనులు, చౌడీ భవనం పునర్నిర్మాణం, రోడ్డు పనులు మంజూరైనప్పటికీ చేపట్టలేదన్నారు. క్రాంతినగర్, శ్రీకృష్ణనగర్, బొల్లకాంప్లెక్స్, శంకర్‌నగర్, వెంకటేశ్వరకాలనీ రోడ్లు, జేబీ కాలనీ స్ర్టాంవాటర్ డ్రైన్ పనులను చేపట్టాలని కోరారు. ప్యాచ్‌వర్క్స్, పాట్‌హోల్స్ ఫిల్లింగ్, క్యాచ్‌పిట్ కవర్లు మార్చడం, స్ర్టాంవాటర్ డ్రైన్ పూడిక తీయడం వంటి పనులు చేపట్టాలని కోరారు.

అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టండి

● **ఈఈని కలిసిన కాంగ్రెస్ నేతలు**



సరూర్‌నగర్‌లో సమస్యలపై ఈఈతో చర్చిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్బీనగర్, జూన్ 21(ఆంధ్రజ్యోతి) : సరూర్‌నగర్ డివిజన్‌లో గతంలో మంజూరైన అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు అధికారులను కోరారు. శుక్రవారం జీహెచ్ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు అధికారులను కలిశారు. డివిజన్‌లో పారిశుధ్యం పూర్తిగా లోపించిందన్నారు. శానిటేషన్, మలేరియా అధికారులు పనిచేయడంలేదన్నారు. గతంలో మంజూరైన భగత్‌సింగ్‌నగర్ కమ్యూనిటీహాల్, మహిళా భవన్, శంకర్‌నగర్ కమ్యూనిటీహాల్, శివాలయం వద్ద మహిళా భవన్ మొదటి అంతస్తు నిర్మాణ పనులు మంజూరై రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు చేపట్టడం లేదని వారు ఈఈని ప్రశ్నించారు. సరూర్‌నగర్ ఓల్డ్ విలేజ్, సరూర్‌నగర్ గాంధీ బొమ్మ నుంచి చౌడీ మీదుగా బొడ్రాయి వరకు, శివాలయం పరిసర ప్రాంతాలు బాపూనగర్‌లో, చెరుకుతోటకాలనీ రోడ్ నంబర్ 3, పోచమ్మబాగ్ కాలనీ మహాత్మాగాంధీ విగ్రహం నుండి పాత పోచమ్మ ఆలయం వరకు రోడ్లన్నీ గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్నాయని ఈఈ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ఈ మేరకు ఈఈకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిని శంకర్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బోయిని మహేందర్‌యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్, బేర బాలకిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీఎస్ఎన్ శ్రీనివాస్‌రావు, కిషోర్‌కుమార్, ఇమ్రాన్ అలీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణ, కందాడి జంగారెడ్డి, జనార్దన్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

చంపాపేట, జూన్ 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజల గుండెల్లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఎప్పటికి నిలిచి ఉన్నారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని చంపాపేటలోని జయశంకర్ విగ్రహానికి శుక్రవారం ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హనుమాన్ ఆలయ ధర్మకర్త బీసుకుంట్ల సతీష్‌గౌడ్, నాయకులు రవి ముదిరాజ్, ఉమామహేశ్వర్, బొంబాయి, రాఘవాచారి, శ్రీనాథ్, ప్రభాకర్, బైగళ్ల రాము పాల్గొన్నారు.



చంపాపేటలో నివాళులు అర్పిస్తున్న మలిదశ ఉద్యమకారులు నర్సింహారెడ్డి, రాము, లక్ష్మణ్

ఉద్యమకారుల ఆధ్వర్యంలో..

చంపాపేటలోని జయశంకర్ సార్ విగ్రహానికి మలిదశ ఉద్యమకారులు రాము, లక్ష్మణ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బైగళ్ల రాము, సిరిక నర్సింహారెడ్డి, నాగభూషణం, ఏడ శంకర్, అంజయ్య, అబీబ్, మహ్మద్, భాను పాల్గొన్నారు.

వనస్థలిపురం: ఎల్బీనగర్‌లోని జయశంకర్ విగ్రహానికి టీపీసీసీ కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్: మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ దుర్గాదీప్‌లాల్, కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిల్ బీజేపీ, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్లు గోవర్ధన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఆర్వో అంజన్‌రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు. బాలాపూర్ చౌరస్తా లో విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు కృష్ణమాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ భిక్షపతిచారి పాల్గొని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ దుర్గ, కమిషనర్ చంద్రశేఖర్

వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో..

ఎల్బీనగర్ : కొత్తపేటలోని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగాచారి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రాములు, రాజేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, కుమార్, విజయలక్ష్మి, వరలక్ష్మి, ఆదర్శ లోకేష్, రేణుక, ధనలక్ష్మి, ప్రసాద్, దీపక్‌లాల్ పాల్గొన్నారు.